

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 163 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 10, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు

త్రివిధ దళాలతో ప్రధాని భేటీ

గుజరాత్‌లో చర్యలపై సిఎంతో ఆరా

చర్యలకు సిఎస్‌లకు హోంశాఖ లేఖ

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

- న్యూఢిల్లీ,మే9(జై భీమ్ న్యూస్):




2



## ఇండియన్ ఆర్మీకి రౌడీ బ్రాండ్ దుస్తులు అందిస్తా

నటుడు విజయ్ దేవరకొండ ప్రకటన

హైదరాబాద్,మే9(జై భీమ్ న్యూస్):

శత్రుదేశం పాకిస్థాన్ పై భారత్ సాగిస్తున్న యుద్ధానికి దేశమంతా మద్దతు పలుకుతోంది. ఇలాంటి టైమ్ లో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా ఇండియన్ ఆర్మీకి మద్దతు తెలిపాడు. మొదటి నుంచి ఇండియన్ ఆర్మీ మీద ఎప్పటికప్పుడ పోస్టులు పెడుతూ మద్దతు తెలుపుతున్నాడు విజయ్. మొన్న ఆపరేషన్ సింధూర్ పై కూడా ప్రశంసలు కురిపించాడు. కానీ పాక్ చేస్తున్న దొంగ దాడులను మన ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొంటుంది. ఈ క్రమంలోనే ఇండియన్ ఆర్మీకి సెలబ్రిటీలు, ప్రముఖులు మద్దతు చెబుతున్నారు. తాజాగా రౌడీ స్టార్ ఓ కీలక ప్రకటన చేశాడు. దేశం కోసం త్యాగాలు చేస్తున్న ఇండియన్ ఆర్మీకి తన రౌడీ బ్రాండ్ దుస్తులు అందిస్తానని ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విజయ్ ప్రకటనను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. విజయ్ ప్రస్తుతం కింగడమ్ సినిమా పనుల్లో బిజీగా ఉంటు-న్నాడు. అలాగే విజయ్ సాంకృత్యన్ తో ఓ సినిమా చేస్తున్నాడు.

## శంషాబాద్ విమానాశ్రయానికి బెదిరింపులు

తనిఖీలు చేసి..భద్రత కట్టుదిట్టం

వివరాలు 5లో

## పేరంటాలు కోరిక తీర్చిన పవన్

పార్టీ కార్యాలయంలో కలసి భోజనం

చీరతో పాటు లక్ష నగదు బహుకారణ

అమరావతి,మే9(జై భీమ్ న్యూస్):

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. తన వీరాభిమాని అయిన 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలుతో కలిసి భోజనం చేశారు. పేరంటాలు కోరిక మేరకు శుక్రవారం జనసేన క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి.. ఆవిడతో కలిసి పవన్ భోజనం చేశారు. అంతేకాదు చీర, లక్ష రూపాయల నగదును కూడా అందించారు. డిప్యూటీ- సీఎంను కలవడమే కాకూండా.. భోజనం చేయడంతో పేరంటాలు సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. పవన్ కల్యాణ్‌తో పేరంటాలు భోజనం వీడియోస్ సోషల్ మీడియాలో

- మిగతా 2లో..



## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

యుద్ధంలో నా సేవలు అందిస్తా

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్,మే9(జై భీమ్ న్యూస్):

పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక- వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫెల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫెల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.






## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం

ఎక్కడి సమస్యలు అక్కడే

అన్నచందంగా పాలన

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం

ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 2లో

## హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు పెద్దపీట

ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు

రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన

ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు

మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

5



## 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదల

హైదరాబాద్,మే9(జై భీమ్ న్యూస్) :

తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయనున్నట్లు-అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్- ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు. తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మూల్యాంకనం తరవాత ఫలితాల ప్రకటనకు అధికారులు ఏర్పాటు చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

## త్రివిధ దళాలతో ప్రధాని భేటీ
## గుజరాత్‌లో చర్యలపై సిఎంతో ఆరా
## చర్యలకు సిఎస్‌లకు హోంశాఖ లేఖ

**న్యూఢిల్లీ,మే9(జై భీమ్ న్యూస్):**

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు-తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్ తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు- ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు. ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ గా ఉండి పౌరుల భద్రతకు పూర్తి స్థాయిలో కట్టు-బడి ఉండాలని సూచనలు చేసింది.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

## జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం
## ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన
## స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం
## ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ఖమ్మం,మే9(జై భీమ్ న్యూస్):**

ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి..అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ- చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ-ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ- సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటున్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు-కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ- చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంపై నిరసనల వెల్లువ

గాజాపై అమాయకులపై అమానవీయ దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ, దానికి అన్ని రకాల అండదండలను అందిస్తున్న అమెరికా దుర్మార్గాన్ని తప్పుబడుతూ అమెరికాలో వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తమవుతూనేవున్నాయి. కొలంబియా యూనివర్శిటీ కేంపస్‌లో బుధవారం మధ్యాహ్నం పాలస్తీనాకు సంఘీభావం తెలియజేస్తూ వర్శిటీలోని గ్రంధాలయాన్ని ముట్టడించారు. వంద మంది పైగా ఆందోళనకారులు గ్రంధాలయంలోకి లోపలికి వెళ్లి ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని నిరసించారు. ఇజ్రాయిల్‌కు, అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ పరిణామాలతో నిరసనకారులకు, యూనివర్శిటీ భద్రతా అధికారులకు ఘర్షణ చోటు చేసుకోవడంతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. లైబ్రరీ ప్రవేశ ద్వారం వైపునకు ఆందోళనకారులను నెట్టేస్తుండగా, జరిగిన ఘర్షణల్లో ఇద్దరు అధికారులు గాయపడ్డారు. 'పాలస్తీనాకు స్వేచ్ఛ కావాలి, నో కాప్స్, నో ఫాసిస్ట్ అమెరికా' అంటూ నినాదాలు మార్మోగాయి. ఈ దశలో స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు న్యూయార్క్ పోలీసులు కొలబియా యూనివర్శిటీ ప్రధాన కేంపస్‌లోకి ప్రవేశించారు. దాదాపు 75మందిని అరెస్టు చేశారు. పాలస్తీనా అనుకూల నిరసనలకు కొలంబియా యూనివర్శిటీ కేంద్రంగా వుంది. గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగి, పెద్ద సంఖ్యలో అరెస్టులు చోటు చేసుకున్న తర్వాత మళ్ళీ ఇంత భారీ స్థాయిలో కొలంబియా వర్శిటీలో నిరసనలు జరగడం ఇదే. ముగ్గురు అంతర్జాతీయ విద్యార్థులను అమెరికా హెూం శాఖ నిర్బంధించడంపై ఈ వారం ప్రారంభంలో కొలంబియా యూనివర్శిటీ ఫ్యాకల్టీ, సిబ్బంది నిరసనలు తెలియచేశారు. నిర్బంధించిన వారందరినీ విడుదల చేసేంతవరకు ఈ నిరసనలు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. తమ విద్యా కార్యకలాపాలకు ఆటంకాలు కలిగితే సహించేది లేదని యూనివర్శిటీ తాత్కాలిక అధ్యక్షులు క్లారే షిప్‌మన్ స్పష్టం చేశారు.

# పేరంటాలు కోరిక తీర్చిన పవన్



మొదటి పేజీ తరువాయి

వైరల్ అయ్యాయి. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన పోతుల పేరంటాలు.. పవన్ కల్యాణ్, జనసేన పార్టీకి వీరాభిమాని. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ తెలిసిందే. పవన్ మీది అభిమానంతో ఆయన విజయం సాధించాలని గ్రామంలోని వేగులమ్మ తల్లికి పేరంటాలు పొర్లు దండాలు పెట్టారు. పవన్ గెలిస్తే అమ్మవారికి గరగ చేయించి సమర్పిస్తానని మొక్కుకున్నారు. పవన్ భారీ మెజారితో గెలవడంతో.. తనకు వచ్చే పింఛను సొమ్ములో రూ.2,500 చొప్పున పోగు చేసింది. 2025 మే నెలతో రూ.27 వేలు కాగా.. ఆ సొమ్ముతో అమ్మవారికి గరగ చేయించి సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి భోజనం చేయాలనుందని చెప్పారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం ఈరోజు పేరంటాలును క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించారు. ఆమెతో కలిసి భోజనం చేయడంతో పాటు, ఆమెను అక్కున చేర్చుకుని తన ప్రేమను చాటారు.





## తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**హైదరాబాద్,మే9(జై భీమ్ న్యూస్):**

భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా దిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎపి కూడా ఇదే తరహాలె కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో ఉంటున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సాయం చేసేందుకు, సమాచారం ఇచ్చేందుకు, వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి సాయం కావాలన్నా కంట్రోల్ రూమ్ నంబర్ 011-23380556ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నంబర్‌తో పాటు-రెసిడెంట్ కమిషనర్ ప్రైవేటు- సెక్రటరీ, లైజన్ హెడ్ నంబర్ 98719-99044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడి నంబర్ 99713-87500, తెలంగాణ భవన్‌లో లైజన్ ఆఫీసర్ నంబర్ 96437-23157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నంబర్ 99493-51270ను సంప్రదించాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# గాజాలో 16 మంది పాలస్తీనియన్లు మృతి



గాజాపై ఇజ్రాయిల్ అమానుష దాడులు కొనసాగుతున్నాయి. గురువారం జరిపిన దాడుల్లో సుమారు 16 మంది పాలస్తీనియన్లు మరణించారని, 24 గంటల్లో 100మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని వైద్య అధికారులు తెలిపారు. డీర్ ఎల్-బాలా, సెంట్రల్ గాజాలోని నుసీరాత్ శరణార్థి శిబిరాలపై గురువారం జరిపిన వేర్వేరు దాడుల్లో సుమారు ముగ్గురు మరణించారని మీడియా పేర్కొంది. గాజాకి తూర్పున ఉన్న షుజాయేలో కాల్పుల్లో మరో వ్యక్తి మరణింకచగా, పలువురు గాయపడ్డారని తెలిపింది. గాజాకు ఉత్తరాన బీట్ లాహియాలోని ఒక నివాసంపై ఇజ్రాయిల్ యుద్ధవిమానాలు జరిపిన దాడిలో ఒకే కుటుంబానికి చెందిన మహిళలు, పిల్లలు సహా తొమ్మిది మంది మరణించారు. శిథిలాల కింద చిక్కుకున్నవారి కోసం సహాయక చర్యలు చేపడుతున్నారు. ఇంటి యజమానితో పాటు ఆతిథ్యం ఇచ్చిన వారు కూడా మరణించినట్లు పేర్కొంది. గాయపడిన వారిని ఇండోనేషియా ఆస్పత్రికి తరలించినట్లు నివేదించింది. బీట్‌లాహియాలో పలువురు నిరాశ్రయలులు ఆశ్రయం పొందుతున్నట్లు మీడియా ముందుగానే ప్రకటించింది. ఖాన్‌యూనిస్ నగరానికి పశ్చిమంలోని నిరాశ్రయుల గుడారాలపై ఇజ్రాయిల్ ఫిరంగులతో విరుచుకుపడింది. ఈ దాడిలో ఒక బాలిక మరణించగా, మరో నలుగురు గాయపడ్డారు.

# ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తాం



ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తాం అని చైనా స్పష్టం చేసింది. భారత్ -పాక్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో %ౖ% చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ... భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా కానీ చైనా వ్యతిరేకిస్తుందంటూ ఆయన స్పష్టం చేశారు. సరిహద్దు దేశాలలో శాంతి నెలకొనాలని ఆకాక్షించారు. పొరుగు దేశాలైన భారత్-పాక్ అంతర్జాతీయ చట్టాలను పాటిస్తూ.. శాంతి, స్థిరత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని కోరారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి.. అంతర్జాతీయ సమాజంతో కలిసి.. నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# విప్లవ వీరుల త్యాగాలను మరవలేం



నయా నాజీవాదం, సైనికవాదానికి వ్యతిరేకంగా రష్యా, చైనాలు నిలిచాయని, రెండో ప్రపంచ యుద్ధంలో అశువులు బాసిన అనేకమంది విప్లవ వీరుల త్యాగాలను ఎన్నటికీ మర్చిపోలేమని రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. విక్టరీ డే పరేడ్ కోసం మాస్కో విచ్చేసిన చైనా అధ్యక్షులు జీ జిన్‌పింగ్‌తో గురువారం పుతిన్ చర్చలు జరిపారు. స్వేచ్ఛ, స్వాతంత్యాల కోసం జరిగిన ఈ యుద్ధంలో సోవియట్ యూనియన్ 2.7 కోట్ల మందిని పోగొట్టుకుందని, చైనా 3.7 కోట్ల మందిని కోల్పోయిందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ నేతృత్వాన ఈ విజయం సాధించామని చెప్పారు. ఫాసిజంపై సాధించిన విజయం ప్రాధాన్యతను ఈ సందర్భంగా పుతిన్ నొక్కి చెప్పారు. చారిత్రక వాస్తవాలను రష్యా, చైనాలు సమర్థిస్తాయని, నయా నాజీవాదానికి, సైనికీకరణ యొక్క ప్రస్తుత వ్యక్తీకరణలకు వ్యతిరేకంగా పోరాడతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య నెలకొన్న చారిత్రక జ్ఞాపకాలను జిన్‌పింగ్ పంచుకున్నారు. వ్యూహాత్మక పొత్తు గురించి నొక్కి చెప్పారు. భారీ మూల్యాలు చెల్లించి, చైనా, రష్యా ప్రజలు ఈ మహత్తరమైన విజయాన్ని సాధించారని వ్యాఖ్యానించారు. తద్వారా ప్రపంచ శాంతికి, మానవాళి ప్రగతికి చారిత్రక సేవలందించారని కొనియాడారు.

# సంపాదకీయం

## మరో సామాజిక విప్లవం

చరిత్ర అన్ని వేళలా ఒకేలా ఉండదు, కాలమాన పరిస్థితులకు తగ్గట్లు మారుతూ ఉంటుంది. కారల్ మార్క్ చెప్పినట్లు చరిత్ర అంటే వర్గ పోరాటమే. 19వ శతాబ్దంలో సాంఘిక సంస్కరణ ఉద్యమం, 20 శతాబ్దంలో జాతీయ స్వాతంత్ర్య పోరాటం, ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు, ప్రస్తుతం 21వ శతాబ్దంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సరియైన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ జనగణనలో కులగణనకై ఉద్యమం. ఇలా ఆయా కాలాల్లో ఆయా ఉద్యమాలు సమాజంపై ప్రభావాన్ని చూపుతూ చరిత్రగా నిలిచిపోయాయి. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. 1931 జనాభా లెక్కల నేపథ్యంలో జనగణనలో కులగణన చేయాలనే ప్రతిపాదన 1951 జనాభా లెక్కల సందర్భంగా ముందుకొచ్చినప్పటికీ కేవలం ఎస్సి, ఎస్టిల జనాభాను మాత్రమే లెక్కించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. మొదటి బిపి కమిషన్ కాక కాళేశ్వర్ కమిషన్ సందర్భంగా, రెండవ బిసి కమిషన్ మండల కమిషన్ సందర్భంగా జనగణనలో కులగణన చర్చకు వచ్చింది. అయినా కేంద్రం ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జనగణనలో కులగణన డిమాండ్ మరోసారి ముందుకొచ్చింది. జనగణనలో కులగణనకై డిమాండ్ ఎన్నిసార్లు ముందుకొచ్చినా కేంద్రం మాత్రం జనగణనలో కులగణన వల్ల దేశ ఐక్యత దెబ్బతింటుందని తోసిపుచ్చుతూ వచ్చింది. భాషా ప్రయోక్త రాష్ట్రాల విషయంలో కూడా ఈ రకమైన అభిప్రాయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం ఉన్నప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో భాష ప్రయోక్త రాష్ట్రాలు ఏర్పాటు అయ్యాయి. 70 సంవత్సరాల భాష ప్రయోక్త రాష్ట్రాల చరిత్రలు దేశాన్ని విచ్ఛిన్నం చేయగల అనైక్యత ఎక్కడా సంభవించలేదని చెప్పవచ్చు. అంటే ఒక విషయంపై మనలో చాలా కాలంగా గూడుకట్టుకున్న ఆలోచనలు వాస్తవం కాదని తేలిపోయింది. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ వచ్చినప్పుడల్లా తోసిపుచ్చిన చరిత్ర కాంగ్రె పార్టీదే.అయినప్పటికీ 2011లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, కులగణన చేయడం జనగణనలో కులగణనకు మొదటిమెట్టుగా చెప్పవచ్చు. ఎన్‌డిఎ ప్రభుత్వం జనగణనలో కులగణనను వ్యతిరేకించినప్పటికీ ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం. అయితే ఈ ఘనత మాత్రం దేశవ్యాప్తంగా ఈ వాదాన్ని చర్చకు తెచ్చిన కాంగ్రెస్ పార్టీది, ఆయా రాష్ట్రాల్లో జనగణనలో కులగణనకై డిమాండ్ చేసిన డిఎంకె, ఎస్పి, ఆర్‌జెడి లాంటి ప్రాంతీయ పార్టీలది. కులగణన చేయడమే కాదు, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానిదే. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కులగణనకు డిమాండ్ చేయడం, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కులగణనకు వాగ్దానం చేయడం, రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించడం, బిసి సంఘాల ఒత్తిడి నేపథ్యంలో కులగణన జరగడం, విద్య, ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుకై శాసనసభ చట్టం చేస్తూ కేంద్రానికి పంపడం చకచగా జరిగిపోయాయి. 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం బిసి సంఘాలు ఢిల్లీలో 'జంతర్ మంతర్' వద్ద డిమాండ్ చేయడంతో కులగణనపై కేంద్రం ఆలోచనలో మార్పు వచ్చిండోచ్చు. కర్ణాటక, తెలంగాణ తోపాటు బీహార్ లాంటి రాష్ట్రాలు కులగణన పూర్తి చేయడం దేశంలో చాలా రాష్ట్రాల్లో కులగణనకై డిమాండ్లు వినిపించడంతో ఒక్కసారిగా కేంద్రం పునరాలోచనలోపడి ఉండవచ్చు. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో చివరి ఉపన్యాసంలో మాట్లాడిన మాటలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ప్రభావాన్ని చూపి ఉండవచ్చు. 'ఒక వ్యక్తికి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా 26 జనవరి 1950 నుంచి మనం రాజకీయ సమానత్వంలోకి అడుగు పెట్టబోతున్నాం. కానీ కొన్ని వందల సంవత్సరాలుగా మన దేశంలో ఉన్న ఆచార, సంప్రదాయాలు మన సమాజంలో సామాజిక, ఆర్థికంగా సమానత్వం సాధించుటకు ప్రతిబంధకాలుగా ఉన్నాయి. రానున్న ప్రభుత్వాలు ఆ ప్రతిబంధకాలను తొలగిస్తూ సామాజిక, ఆర్థిక సమానత్వానికై ప్రయత్నించాలి. సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించనినాడు పీడిత ప్రజలు ఈ రాజ్యాంగ సభ కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామిక వ్యవస్థను కుప్పకూలుస్తారు అని హెచ్చరించారు. ఈ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ వర్గాలైన బిపి ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సామాజిక, ఆర్థిక రంగాల్లో సమానత్వం చేకూర లేదనే చెప్పవచ్చు. ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా రాజకీయ సమానత్వం ఉన్నట్లు కనబడిన, ఆర్థిక అసమానతలు, ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోలేని పరిస్థితుల వల్ల అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం గల రాజకీయ సమానత్వం ఇప్పటికీ సాధ్యం కాలేదు. దీనికి తోడు రాత్రికి రాత్రి ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చిన కేంద్రంపై దేశవ్యాప్తంగా బిసిలందరూ అసంతృప్తితో ఉన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ తగ్గడం, రానున్న బీహార్, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో జనగణనలో కులగణననే ప్రధాన ప్రచారాంశంగా ఉండడంతో కేంద్రం ఆలోచన మారి ఉండవచ్చు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం సాధించాలంటే దేశవ్యాప్తంగా డిమాండ్‌గా వస్తున్న జనగణనలో కులగణన ఒక్కడే పరిష్కార మార్గంగా కేంద్రం భావించి ఉండవచ్చు. జనగణనలో కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతించాల్సిందే. అయితే ఇల్లు అలుకగానే పండుగా కాదన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంబడి సంబరపడిపోకూడదు. రానున్న జనగణనలో కులగణనకై కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న మార్గదర్శకాలను బిసి సమాజం నిశితంగా గమనించాలి. జనగణనలో కులగణన చేస్తే సరిపోదు. కులగణన రిపోర్టు కనుగుణంగా మండల కమిషన్ సూచించిన 40 సిఫారసులను అమలు చేయాలి. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో సమానత్వం సాధించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే జనగణనలో కులగణన చేపట్టినదానికి సార్థకత చేకూరుతుంది. రాజ్యాంగ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించబడుతుంది.

## గుజరాత్ తీరంలో భారీగా ఆర్మీ షిపుల మోహరింపు



పాకిస్తాన్ డ్రోన్స్, మిస్సైల్స్ తో దాడులు చేస్తుండటంతో అప్రమత్తమైన భారత ఆర్మీ ఎప్పటికప్పుడు వాటిని తిప్పికొడుతోంది. జమ్ము, అమృత్ సర్ వంటి సున్నితమైన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతోంది పాక్. దీంతో భారత ఆర్మీ ఎదురుదాడికి దిగింది. లాహోర్, కరాచీలో బాంబులతో విరుచుకుపడింది. గుజరాత్ సముద్రతీరం వెంబడి భద్రత కట్టుదిట్టం చేశారు. సముద్రంలో భారీగా ఆర్మీ షిప్‌లు మోహరించారు. ఇక, పోలీసులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సెలవులను హర్యానా ప్రభుత్వం రద్దు చేసింది. మరోవైపు, దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేస్తోంది. దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని విమానాశ్రయాల్లోని సెకండరీ లాడర్ పాయింట్‌లో ప్రయాణికుల తనిఖీలు చేపట్టాలని అధికారులు సూచించారు. ఎయిర్‌పోర్ట్ టెర్మినళ్లలో సందర్శకుల అనుమతిపై నిషేధం విధించారు. విమానాశ్రయాలకు ప్రయాణికులు 3 గంటల ముందే రావాలని తెలిపారు. అలాగే, దేశంలోని ప్రముఖ దేవాలయాలు వద్ద భద్రతా తనిఖీలు ముమ్మరం చేశారు. సరిహద్దు రాష్ట్రాల్లో అధికారులు ఎవరూ జిల్లా దాటి వెళ్లవద్దని ఆదేశించారు. ప్రజలందరూ ఇళ్లలోనే ఉండాలని తెలిపారు.

# కౌలు రైతుల ఆర్థిక ఇబ్బందులు!

మానవ మనుగడకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా పరిగణించే మనం, ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసే రైతును మాత్రం ఆర్థికంగా ఆదుకోలేకపోతున్నాం. సమస్యలకు కారణాలు ఏవైనా బలిపశువు మాత్రం రైతే. ప్రముఖ తెలుగు దినపత్రికల కథనాల ప్రకారం గత కొన్ని నెలల్లో తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. అందులోను యువ కౌలు రైతుల ఆత్మహత్యలు చేసుకోవడం గమనిస్తున్నాం. ఒక వైపు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు యువత వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకోవాలని సూచిస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం మరింత బాధాకరం. తగినంత వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల గ్రామీణ యువత ఇలాంటి సంఘటనలు చాలా ప్రభావితం చేస్తాయి. రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం అప్పుల భారం. ప్రభుత్వ అధికారికా లెక్కలైన 77వ జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఒ)-వ్యవసాయ గృహాల పరిస్థితి అంచనా -2018- 19 ప్రకారం దేశంలోని 50.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల భారాన్ని మోస్తున్నాయి. అదే విధంగా, మన రాష్ట్రంలో 91.7 శాతం రైతు కుటుంబాలు అప్పులు బారినపడ్డాయి. ఇలా అప్పుల భారాన్ని తట్టుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందులోను కౌలు రైతులు సాధారణ రైతుల కంటే అధికంగా నష్టపోతున్నారు. దేశవ్యాప్తంగా సుమారుగా 22.804 మిలియన్ల వ్యవసాయ కుటుంబాలు అనగా మొత్తం సాగు కుటుంబాలలో 17.3% శాతం వ్యవసాయ కుటుంబాలు 13% వ్యవసాయ ప్రాంతాన్ని కౌలు రైతులు సాగుచేస్తున్నారు.

తెలంగాణ వ్యవసాయ గణన-2021- 22 ప్రకారం రాష్ట్రంలో 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం భూకమతాల సంఖ్య 70.60 లక్షలు కాగా, భూమిని లీజుకు తీసుకున్న కుటుంబాల శాతం: 12.7 (2018-19). అందులో సుమారుగా 90.1 శాతం కౌలు రైతులు నేరుగా స్థిరమైన డబ్బు చెల్లించి సాగు చేయడం ద్వారా పంటలో నష్టం వస్తే అప్పుతోపాటు వడ్డీ చెల్లించలేక అప్పుల బారినపడుతున్నాడు. ఈ నేపథ్యంలో కౌలు రైతును ఆదుకోవడం ప్రభుత్వాల నైతిక బాధ్యత. ఆర్థిక నిచ్చెనలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తి కూడా సంతోషంగా ఉన్నప్పుడు మాత్రమే దేశ శ్రేయస్సు స్థిరంగా ఉంటుండి. కౌలు రైతుల సమస్యలు అనేక సంవత్సరాల నుండి కొనసాగుతున్నా ప్రభుత్వాలు కౌలు రైతులను ఆదుకోవడంలో విఫలమవుతున్నాయి. ప్రస్తుత దేశ కౌలు రైతుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చూస్తే కౌలు వ్యవసాయం అనేది ఒక ఆర్థిక అవసరం, ఇంతకు ముందు అనుకున్నట్లుగా భూస్వామ్య విధానానికి చిహ్నం కాదు. వ్యవసాయం అన్నది భూస్వాములకు, కాడెద్దులు లేదా ఎకరం భూమి ఉన్నా వారికే పరిమితం కాకూడదు. నేటి ఆధునిక వ్యవసాయ విధానంలో యాంత్రీకరణ పెరగడం వల్ల వ్యవసాయం చేసే వారి పరిధి పెరిగింది. సామాన్య వ్యవసాయ కూలి తన శారీరక వ్యవసాయ సామర్థ్యం వల్ల తనకు సెంటు భూమి లేకున్నా కౌలుకు భూమిని తీసుకుని వ్యసాయాన్ని చేయడానికి ముందుకొస్తున్నాడు. అయితే, భూమి లీజుపై చట్టపరమైన ఆంక్షలు విధించడం వల్ల సాగు సామర్థ్యాన్ని



అనేక విధాలుగా ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. అందులో ప్రధానంగా భూమి లీజుపై చట్టబద్ధమైన నిషేధం లేదా పరిమితులు వల్ల దేశంలోని చాలా రాష్ట్రాలలో దాచిన లేదా రహస్య కౌలుకు సాగుకు దారితీశాయి. అదే విధంగా కౌలు రైతులకు సంస్థాగత క్రెడిట్, బీమా, ఇతర ప్రభుత్వ సేవలకు దూరమవుతున్నారు. దానివల్ల రోజువారీ వ్యవసాయ పనులకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నవి. అంతేకాకుండ, చాలా మంది భూయజమానులు తమ భూములను బీడుగా ఉంచడానికి ఇష్టపడుతున్నారు ఎందుకంటే తమ భూములను లీజుకు ఇస్తే భూమి హక్కును కోల్పోతారనే భయం ఉంది. ఈ నేపథ్యంలో, వివిధ రాష్ట్రాలలో ఉన్న వ్యవసాయ కౌలు చట్టాలను సమీక్షించి వేగవంతమైన గ్రామీణ పరివర్తన కోసం భూమి లీజును చట్టబద్ధం చేసి సరళీకరించాల్సిన అవసరం ఉంది. చట్టబద్ధమైన అధికారిక కౌలు వ్యవసాయం దోపిడీకి దారితీస్తుందనేది ఇకపై నిజం కాదు.

వాస్తవానికి కౌలు రైతుల బేరసారాల శక్తి కాలక్రమేణా గణనీయంగా మెరుగుపడడంతోపాటు గ్రామీణ ప్రజలకు నియమాలు, చట్టాలపై అవగాహన పెరిగి ప్రజాస్వామ్య ప్రక్రియల ద్వారా రాజకీయంగా మరింత శక్తివంతులుగా మారారు. అందువల్ల, ప్రస్తుతం ఉన్న భూమి లీజును చట్టబద్ధం చేయడం వలన కౌలుదారులకు కాలపరిమితి భద్రతను అందిస్తుంది. భూమి లీజుకు చట్టబద్ధత చేయడం వల్ల కౌలుదారు రైతులకు సంస్థాగత రుణాలు, బీమా, వివిధ రకాల ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారు. దానితో సాగుకు ఎలాంటి ఆర్థికపరమైన అవరోధాలు లేకుండా పంటల ఉత్పత్తి మెరుగుపడుతుంది. భూమిలేని పేదల వ్యవసాయ సామర్థ్యం, సమానత్వాన్ని మెరుగుపరచడం కోసం 2016లో నీతిఆయోగ్ వ్యవసాయ భూమి లీజింగ్‌పై నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి దేశంలోని వివిధ రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోగల వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం రూపొందించింది. నమూనా చట్టంలో లీజు ఒప్పందం వివరాలు, నిబంధనలు, షరతులు స్పష్టంగా పొందుపర్చి కౌలు రైతులను ప్రభుత్వ అందించే అన్ని రకాల సేవలకు అర్హులుగా చేసే విధంగా రూపొందించింది. అంతేకాకుండా, భూయజమానికి భద్రత కల్పిస్తూ కౌలు రైతు భూమిపై ఎటువంటి హక్కును పొందడు, దీర్ఘకాలం కౌలుకు తీసుకున్న వారసత్వంగా భూమి హక్కును పొందలేరని స్పష్టంగా పొందుపర్చడమే కాకుండా ఎలాంటి సమయంలోనైనా లీజును ముందుగా హెచ్చరించి రద్దు చేయవచ్చని, ఒకవేళ వివాదాలు ఏర్పడినచో ఎలా పరిష్కరించాలో కూడా నమూనా చట్టంలో పొందుపర్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ భూ లైసెన్స్ పొందిన సాగుదారుల చట్టం -2011ను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 క్రింద తెలంగాణ భూ లైసెన్స్ పొందిన సాగుదారుల చట్టం, 2011 గా స్వీకరించి కొనసాగుతున్నది. ఈ చట్టంలో లైసెన్స్ పొందిన భూమి సాగుదారు అంటే ఎవరు, రుణ అర్హత కార్డు జారీ చేసి ప్రభుత్వ ఆర్థిక సంస్థలు పంట రుణాన్ని మంజూరు చేయవచ్చు అన్న మౌలిక అంశాలను పొందుపర్చినప్పటికీ చాలా అంశాలను స్పష్టంగా నిర్వచించబడలేదు లేదా ప్రస్తావించబడలేదు. ఈ తరుణంలో ప్రస్తుతం ఉన్న చట్టాన్ని నేటి మన రాష్ట్ర సాగు పరిస్థితులకు అనుగుణంగా నీతిఆయోగ్ వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం ప్రకారం చాలా అంశాలను సవరించాలి. మన దేశంలో వ్యవసాయ భూముల రికార్డులను డిజిటలీకరణం చేయడానికి కేంద్ర ప్రభుత్వ కేబినెట్ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌ను ఆమోదించింది. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ద్వారా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మించనుంది. అందులో అగ్రిస్టాక్ ద్వారా రైతుల పట్టిక, జియో రెఫరెన్సుతో కూడిన గ్రామా చిత్రాన్ని, పంటల విత్తిన పట్టిక రూపొందించి ప్రతి రైతుకు ఒక గుర్తింపు కార్డును ఇవ్వనున్నారు. కేబినెట్ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌కు అనుగుణంగా మన రాష్ట్రంలో గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ భూములను డిజిటలీకరణం చేయడానికి పూనుకున్నాయి. దీని ద్వారా రైతులకు ఉపయోగపడే అనేక రకాల సేవలను అందించడం సులువడంతో పాటు కౌలు రైతులు యజమానులు, ప్రభుత్వాల మధ్య కౌలుకు సంబంధిత సేవలు అందించడంలో సహాయపడవచ్చు. కౌలు రైతులను ఆదుకోవడంలో భూయజమాన్యులు కీలక పాత్ర పోషించనున్నారు. భూయజమానులు తమ భూములను కాపాడుకుంటూ కౌలు రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను అందించడంలో అన్ని విధాలా సహకరించినట్లైతే కష్టపడి పండించే కౌలు రైతును ఆదుకొని వారి సంక్షేమంలో సహాయపడినవాళ్లవుతారు. స్వాతంత్ర్యం సమయంలో 70 శాతం దేశ జనాభా వ్యవసాయ మీద ఆధారపడి జీవన కొనసాగించేది. 2024 నాటికి వ్యవసాయం మీద ఆధారపడే వారి సంఖ్య 46.1 శాతానికి చేరింది. మరోవైపు పెరుగుతున్న దేశ జనాభాకు సరిపడా ఆహార భద్రతా కల్పించడం రానున్న రోజుల్లో ప్రధాన సమస్యగా మారనుంది. ఈ తరుణంలో వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకునే వారిని ప్రోత్సహించడం ప్రభుత్వాల బాధ్యత. కౌలు రైతుల చట్టపరమైన భద్రత కల్పించి వారికి కూడా సాధారణ రైతులకు ప్రభుత్వాలు అందించే పథకాల సేవలను అందించినట్లైతే సేద్యం చేసేవారి సంఖ్య పెరుగుతుంది. దీనికి మేధోపరమన స్థాయిలోనే కాకుండా చట్టబద్ధమైన విధాన, పరిపాలన స్థాయిలో చర్యలు తీసుకున్నట్లైతే కౌలు రైతుకు మేలు జరుగుతుంది.

## పవన శక్తిని ఒడిసిపడదాం !

గాల్లో మండి శక్తిని ఇవ్వగల పదార్థాన్ని ఇంధనంగా నిర్వచిస్తాం. ఆది మానవుడి నుంచి నేటి వరకు బొగ్గు, వంట చెరుకు, పెట్రోల్, డిసిల్, కిరోసిన్. వంట గ్యాసు లాంటి ఘన/ద్రవ/వాయు పదార్థాలను ఇంధనాలుగా మాడుతూ వస్తున్నాం. భూమి పొరల్లోంచి తవ్వి తీసిన బొగ్గు, పెట్రోలియం లాంటి ఉత్పత్తులను శిలాజ ఇంధనాలుగా పిలుస్తున్నాం. నేడు విద్యుత్ వినియోగమే ప్రజల జీవనాధారంగా మారిన వేళ శిలాజ ఇంధనాల కొరతతో పాటు వాటి వాడకం వల్ల జరుగుతున్న పర్యావరణ విధ్వంసం వల్ల తరిగే సాంప్రదాయ పునరుత్పాదకత సాధించలేని శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గిస్తూనే తరగని, సాంప్రదాయేతర, పునరుత్పాదక శక్తి వనరుల పట్ల మానవ ఆలోచనలు వెళ్లవలసిన అగత్యం ఏర్పడింది. నేడు పునరుత్పాదక శక్తి వనరులుగా సౌర, పవన, అలల, జియోథర్మల్, హైడ్రో, బయోమాస్ లాంటివి నిలుస్తున్నాయి. గాలులు వీచినపుడు వచ్చే పవనాలతో గాలి మరలను లేదా విండ్ మిల్స్‌ను అమర్చి విద్యుత్తు శక్తిగా మార్చడం అనాదిగా జరుగుతూ వస్తున్నది. నెథర్‌లాండ్స్‌లో ప్రారంభంపైన విండ్ మిల్స్ విప్లవం నేడు ప్రపంచ దేశాలన్నింటిలో ప్రవేశిస్తున్నది. పవన శక్తిని ఒడిసి పట్టే సునాయాస విండ్ మిల్స్ లేదా గాలి మరలకు విస్తృత ప్రచారం కలిపించడానికి ప్రతి ఏట 10 మే రోజున "జాతీయ విండ్ మిల్ లేదా గాలి మరల దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. పర్యావరణ హిత, గ్రీన్, క్లీన్ ఎనర్జీగా లభస్తున్న పవన శక్తిని విండ్ మిల్స్ ద్వారా గ్రామీణ, మునిసిపల్, ఇతర విభాగాల్లో విద్యుత్ లేదా ఇతర రూపాల్లో వాడడం కొనసాగుతున్నది. నాటి విండ్ మిల్స్‌కు సాంకేతిక సొబగులు అద్ది అత్యాధునిక విండ్ టర్బైన్స్‌ను కూడా రూపొందించి ముందుకు సాగడం జరుగుతోంది. సహజ పవన గమనాలకు అనుగుణంగా గతిశక్తిని గాలి మరలను అమర్చి పర్యావరణహిత, హరిత, శుద్ధ విద్యుత్తు శక్తిని ఉత్పత్తి చేయడం నేడు సర్వత్రా కనిపిస్తున్న దృశ్యాలు. భూతాపానికి గ్రీన్ హౌజ్ వాయువుల ఉద్గారకాలను తగ్గించడం, కార్బన్ ఎమిషన్స్‌ను కట్టడి చేయడం, ఖర్చు తక్కువ కావడం, మేయింటెనెన్స్ సులభం కావడం, శక్తి అవసరాలను తీర్చడం, భూభాగానికి సహకరించడం, విండ్ మిల్స్ స్థాపన సులభం కావడం, ఉద్యోగాల కల్పన జరగడం లాంటి పలు ప్రయోజనాలు కలిగిన పునరుత్పాదక పవన శక్తి ఉత్పత్తితో పాటు వాడకాన్ని కూడా ప్రోత్సహించడం నేటి అవసరంగా మారింది. గాలి మరల వాడకంతో వన్యప్రాణుల సహజత్వానికి విఘాతం కలగడం, శబ్ద కాలుష్యానికి కారణం కావడం, ఎత్తైన ప్రదేశాల్లో భూమి అనుకూలంగా ఉండడం లాంటి ప్రతికూలాలు ఉన్నప్పటికీ పనవ శక్తిని విద్యుత్ రూపంలోకి మార్చడం విధిగా జరగాలి. ప్రపంచవ్యాప్తంగా 80 శాతం అత్యధిక పవనశక్తిని ఉత్పత్తి చేస్తున్న ఐదు దేశాల్లో జర్మనీ, అమెరికా, డెన్మార్క్, స్పెయిన్, భారత్ ఉన్నాయి. భారత్‌లో పవనశక్తిని అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల జాబితాలో ఏపి, గుజరాత్, కర్నాటక, ఎంపీ, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళ నాడులు ముందున్నాయి. భారత పునరుత్పాదక శక్తి వనరుల మంత్రిత్వశాఖ లక్ష్యాల ప్రకారం 2030 నాటికి 30 జిడబ్ల్యూ పవన శక్తిని ఒడిసి పట్టడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. విండ్ టర్బైన్స్ ద్వారా పవనంలో దాగిన గతి శక్తిని, తొలుత యాంత్రిక శక్తిగా మార్చడం, యాంత్రిక శక్తిని విద్యుత్తు శక్తిగా మార్చడం భారతంలో విస్తృతంగా జరుగుతున్నది. పర్యావరణ హిత, గ్రీన్, క్లీన్, తరగని, పునరుత్పాదక పవన శక్తిని వీడడం వల్ల ప్రత్యక్షంగా కార్బన్ ఉద్గారాలు తగ్గిపోయి ప్రతికూల వాతావరణ మార్పులు అదుపు చేయబడతాయి. సులభంగా, ఉచితంగా, విరివిగా అందుబాటులో ఉన్న పవన శక్తిని విద్యుత్‌గా మార్చడం వల్ల వ్యక్తిగత శక్తి స్వేచ్ఛ లభిస్తుంది. నేడు సోలార్ పవర్ ప్లాంట్ల వలె విండ్ పవర్‌ను వాడడం కూడా బహుళ ప్రచారంలోకి రావాలి, రేపటి పరిశుద్ధ పర్యావరణానికి పునరుద్దరణ జరగాలి.

## ఛండీగడ్‌లో మళ్లీ ఆర్మీ సైరన్..!

ఛండీగడ్ : భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమవుతున్న వేళ.. ఛండీగడ్‌లో మళ్లీ ఆర్మీ సైరన్ మోగింది. స్థానిక వైమానిక కేంద్రం నుంచి హెచ్చరికలు వచ్చినట్లు తెలుస్తోంది. ఛండీగడ్ ప్రాంతంలో దాడులు జరిగే అవకాశం ఉందన్న ఉద్దేశంతో అధికారులు సైరన్ వార్నింగ్ ఇచ్చారు. ప్రజలంతా ఇండ్ల లోపలే ఉండాలని, బాల్కనీలకు కూడా దూరంగా ఉండాలని ఛండీగడ్ ప్రభుత్వ యంత్రాంగం ప్రకటన చేసింది. శుక్రవారం ఉదయం జమ్మూలోనూ సైరన్లు మోగాయి. నిఘా వర్గాల సమాచారం మేరకు పాక్ దాడులు జరిపే అవకాశముందని భావించి ఆర్మీ ప్రజలకు ఈ రకమైన ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. మరొకవైపు ఢిల్లీలోనూ హై అలెర్ట్ ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులను రద్దు చేశారు. ఇండియా గేట్ సమీపంలో సందర్శకులను, స్థానికులు రాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



## అత్యధిక సార్లు రక్తదానం చేసిన కానిస్టేబుళ్ళను అభినందించిన సీపీ





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మూర్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కన్నె రాజు అలియాస్ స్విమ్మర్ రాజు, కెయుసి కానిస్టేబుల్ రవీందర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం అభినందించారు. వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవం పురస్కరించుకొని సుబేదారిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమంలో కానిస్టేబుల్ కన్నేరాజు 37వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, కానిస్టేబుల్ రవీందర్ 18 సార్లు రక్త దానం చేసినట్లుగా రెడ్ క్రాస్ సంస్థ కార్యవర్గ ప్రతినిధులు ముఖ్య అతిధి వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకరావడంతో కన్నె రాజు, రవీందర్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించడంతో పాటు ఇరువురు కానిస్టేబుళ్లకు సర్టిఫికెట్లను అందజేశారు. రాజు, రవీందర్ లను స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని. ముఖ్యంగా ఏప్రిల్, మే మాసల్లో రక్త నిధుల్లో రక్తం కొరత ఏర్పడుతుందని. కావున కొరతను ఆదిగమించేందుకు యువత రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని సీపీ సూచించారు.

## డాక్టరేట్ పొందిన ఎన్ కవిత

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



ంకాకతీయ విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ పరిశోధకురాలు కవిత ఎన్. కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ కవిత ఎన్. సింతేసిస్, ఏంటిమైక్రోబియల్ అండ్ కంప్యూటేషనల్ స్టడీస్ అఫ్ సచీఫ్ బేస్ మెటల్ కంప్లీక్స్ అనే అంశం పై విభాగ ఆచార్యులు ఆచార్య టి. సవితా జ్యోత్స్న పర్యవేక్షణలో పూర్తీ చేసారు, డాక్టర్ కవిత ఎన్. ప్రస్తుతం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో రసాయన శాస్త్ర విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

## జడ్పీహెచ్ఎస్ అంబాల పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**






కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి 2002-03 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బోయిని దుబ్బరాజు (కరెంట్), గొప్పగాని విక్రమ్, హైమావతిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు కృష్ణ కుమార్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, సదానందం, రవీంద్రబాబు, శంకరయ్యలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ 22 వసంతాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకోవడంలో కుటుంబంలోని వ్యక్తులు లాగా కష్టసుఖాలు, మంచి చెడులు, సుఖసంతోషాలు, ఒకరికి సంబంధించి ఇంకొకరు పంచుకోవడం చాలా ఆనందంగా ఉంటుందని, ప్రతి ఒక్కరికి నాకు కుటుంబంలో పూర్వ విద్యార్థులందరూ తోడుగా ఉంటారని ధైర్యంగా ఉంటుందని, ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, విద్యార్థిగా గడిపిన జీవితాన్ని మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. పూర్వక విద్యార్థులు గొప్పగాని రాజు, తాటిపాముల కిరణ్, సిరిమల్ల నాగరాజు, దద్దు కుమార్, రావుల రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు - మంత్రి పొంగులేటి!

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రకటించారు.ప్రెస్ అకాడమీ భవనాన్ని ఈ నెలాఖరులోగా ప్రారం భిస్తామని, మంత్రి అన్నారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలవారీగా పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాంపల్లి ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనానికి మరమ్మతులు పూర్తి చేయించి ఈ నెలా ఖరులో ప్రారంభిస్తామని తెలిపారు. మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొంది స్తామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు, అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫిక్స్?డ్? డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీ ఖర్చు పెడుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్ డ్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రెస్ అకాడమీ



ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు.. తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని... ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

**అభ్యర్థుల అర్హతలు..**

ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్), డిప్లొమా (సివిల్), బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత.

**దరఖాస్తు విధానం..**

దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి పొందవచ్చు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ. 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే)

**ఫీజు వివరాలు..**

ఓసి అభ్యర్థులకు రూ.10,000/-

బీసీ అభ్యర్థులకు రూ.5,000/-

ఎస్సి/ ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500/-

లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని... అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని అట్టి ప్రకటన లో కలెక్టర్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9704443476, 9398987337 నంబర్లకు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.



పత్రికా ప్రకటన

1.లైసెన్స్ సర్వేయర్ల ఎంపిక మరియు శిక్షణ కొరకు భూమి కొలతలు మరియు రికార్డులశాఖ వారిచే నోటిఫికేషన్ ఇవ్వబడినది. దిగువతెలిపిన అర్హతలు గల అభ్యర్థులు మీ సేవా కేంద్రాల ద్వారా తేది 5 మే 25 నుండి 17 మే 25 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చును అని తెలియజేసినారు.

2.అభ్యర్థుల అర్హతలు:

- ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) – కనీసం 60% మార్కులతో
- ఐటిఐ డ్రాఫ్ట్స్మెన్ (సివిల్)
- డిప్లొమా (సివిల్)
- బి టెక్ (సివిల్)
- లేదా ఇతర సమానమైన అర్హత

3.ఎంపిక ఐన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో 50 పని దినాలు శిక్షణ ఇవ్వబడుతుంది అని తెలియజేశారు మరియు శిక్షణ రుసుము OC అభ్యర్థులు రూ.10,000, BC అభ్యర్థులు రూ.5,000, SC/ST అభ్యర్థులు రూ:2,500 చెల్లించవలసి ఉంటుంది అని తెలియజేసినారు.

4.మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే మరియు భూరికార్డుల కార్యాలయము వరంగల్ 9704443746,9398987337 నంబర్లకు సంప్రదించ వచ్చునని జిల్లా కలెక్టర్ వరంగల్ గారు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు

కారోబార్‌కు వినతిపత్రం అందచేసిన అఖిలపక్ష నాయకులు



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాల్సి ఉండగా, అనర్హులకు జాబితాలో చోటు కల్పించడంపై అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ లిస్ట్ లిస్టులో నిరుపేదల కాకుండా 50% పైగా అనర్హులకు, కాంగ్రెస్ నాయకుల పేర్లు వెరిఫికేషన్ లిస్టులో ఉండటాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులు, అర్హులైన లబ్ధిదారులు సమావేశమయ్యారు. గ్రామ కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో కారోబార్ కు ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు అందించాలని వినతిపత్రం అందచేశారు.అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ..గ్రామంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు ఇష్టనుసారంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించుకొని నిజమైన అర్హులను మోసం చేశారాని అఖిలపక్ష నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఆదికారుల నుంచి స్పందన కరువైందన్నారు.పూర్తిగా ఇల్లు లేకుండా కిరాయిలకు ఉంటున్న వారిని వదిలేసి ఇందిరమ్మ కమిటీ కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడాన్ని వ్యతిరేకించారు.స్థానిక ఎమ్మెల్యే కల్పించుకొని రీసర్వే చేయించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేంతవరకు అఖిలపక్ష నాయకుల పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల కుమార్, కాటబోయిన అశోక్, గడ్డం రఘువంశీ గౌడ్, తీగల లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ యూత్ నాయకుడు దిలీప్, కుమార్, ప్రశాంత్, ఏలియా, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రాజు, బిజెపి నాయకులు మహేష్ గౌడ్, కోటేశ్వర్, పులి సాగర్, బీఎస్పీ మండల నాయకులు సామ్యూల్, సందీప్, డి.ఎస్.పి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చింతగట్టు సబ్ స్టేషన్ పరధిలోని కరంట్ నిలిపివేత

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హాసన్ పర్తి మండలంలోని చింతగట్టు సబ్ స్టేషన్ పరధిలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు జయగిరి సబ్ స్టేషన్ పరధిలోని ప్రాంతాలకు, ఎల్లాపూర్ సబ్ స్టేషన్ పరధిలోని ప్రాంతాలకు, నాగారం, ముచ్చర్ల సబ్ స్టేషన్ పరధిలోని ప్రాంతాలకు సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫర నిలిపివేయుచున్నామని కావున వినియోగదారులు సహకరించగలరని టీజీ ఎంపీడీసీఎల్ డి.ఈ బి. సామ్యానాయక్, ఎఈలు హనుమకొండ రూరల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఎన్సీపీ (ఎన్డీయే కూటమి) కమిటీల నియామకం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



ఎన్సీపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ మద్దిశెట్టి సామేలు శుక్రవారం కొన్ని నియామకాలను చేపట్టారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పుట్టబంతి హరిబాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా ఊకే వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఓరుగంటి రమేష్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా పొనక చరణ్ రాజు, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పలగాని శ్రీనివాసరావు గౌడ్ గా నియమించారు. వీరి నియామకాలను జాతీయ అధ్యక్షులు, మహరాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ దాదా, జాతీయ యూత్ అధ్యక్షులు ధీరజ్ శర్మకార్యాలయం పంపడం జరుగుతుంది. మద్దిశెట్టి సామేలు, ఎన్సీపీ(ఎన్డీఏ కూటమి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు





**నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం**
**తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట**
**ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు**
**రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన**
**ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు**
**మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం**

**హైదరాబాద్,మే9(జై భీమ్ న్యూస్):**

మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందె భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది.




## ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఆవరణలోని నూతన శ్రీ ఎల్లమ్మ దేవాలయం నందు ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ను దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు ఆహ్వానించారు.అయన వెంట ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,అర్చకులు ఉప్పుల శ్రీనివాస్, నందనం భాను ప్రసాద్ శర్మలు ఉన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయానికి బెదిరింపులు

**తనిఖీలు చేసి..భద్రత కట్టుదిట్టం**

**హైదరాబాద్,మే9(జై భీమ్ న్యూస్):**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు, భారత్- పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు- డేగ కళ్లతో విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. విమానాశ్రయం చుట్టూ ఏర్పాటు- చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీనగర్, అమృత్‌సర్, జోధ్‌పుర్, చండీగఢ్, రాజ్‌కోట్ వెళ్లే విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు.

## జమ్మూలో ఒమర్ అబ్దుల్లా ఆకస్మిక పర్యటన



జమ్ముకశ్మీర్‌లో సరిహద్దు వెంబడి ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. జమ్ము నగరం, జమ్ము డివిజన్‌లోని ఇతర ప్రాంతాలపై పాకిస్థాన్ గురువారం రాత్రి జరిపిన డ్రోన్ దాడి విఫలమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పరిస్థితిని సమీక్షించేందుకు శుక్రవారం జమ్ముకు బయలుదేరారు. "గత రాత్రి జమ్ము నగరం, డివిజన్‌లోని ఇతర ప్రాంతాలపై జరిగిన విఫలమైన పాకిస్థానీ డ్రోన్ దాడి అనంతరం పరిస్థితిని సమీక్షించేందుకు ఇప్పుడు జమ్మూకు వాహనంలో వెళ్తున్నాను" అని సీఎం తన ఎక్స్ ఖాతాలో తెలిపారు.జమ్ము, సాంబా, ఆర్.ఎస్. పురా, ఇతర ప్రాంతాలలో పాకిస్థానీ డ్రోన్లు, తక్కువ శ్రేణి క్షిపణులను భారత బలగాలు అప్రమత్తంగా వ్యవహరించి నిర్వీర్యం చేశాయి. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సాంబా జిల్లాలో పాకిస్థాన్ సైనికుల సహకారంతో ఉగ్రవాదులు చేసిన చొరబాటు యత్నాన్ని కూడా భారత దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి. "నిన్న రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో అంతర్జాతీయ సరిహద్దు మీదుగా భారీ చొరబాటు యత్నాన్ని భగ్నం చేశాం. చొరబాటుకు యత్నించిన ఉగ్రవాదులను పాకిస్థాన్ వైపునకు తిరిగి వెళ్లేలా చేశాం" అని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ప్రతినిధి ఒకరు వెల్లడించారు. మరోవైపు, బారాముల్లా జిల్లాలోని ఉరీ సెక్టార్‌లో పౌర నివాస ప్రాంతాలపై పాకిస్థాన్ దళాలు జరిపిన భారీ మోర్టార్ కాల్పుల్లో ఒక మహిళ మరణించగా, మరో మహిళ గాయపడ్డారు. రాజేర్‌వాణి నుంచి బారాముల్లా వెళ్తున్న వాహనంపై మొహురా సమీపంలో నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) మీదుగా పాక్ దళాలు ప్రయోగించిన షెల్ తగలడంతో ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో నర్గీస్ బేగం అనే మహిళ మృతి చెందగా, హఫీజా బేగం అనే మరో మహిళ గాయపడ్డారు.

## 24 విమానాశ్రయాల మూసివేత

న్యూఢిల్లీ : భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది చోట్ల దాడులు చేసి ఉగ్రమూకల స్థావరాలను పూర్తిగా ధ్వంసం చేసింది. ఆ తర్వాత పాకిస్థాన్ వక్రబుద్ధితో భారత్‌పై దాడులకు తెగబెడుతోంది. డ్రోన్, మిస్సైల్ లతో దాడులు చేస్తోంది. ఆ దాడులను భారత బలగాలు దీటుగా తిప్పికొడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో పంజాబ్, జమ్మూకశ్మీర్, లడఖ్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లోని 24 ఎయిర్‌పోర్టులను గురువారం తాత్కాలికంగా మూసివేశారు. ఈ ప్రాంతాలు సరిహద్దుకు సమీపంగా, వ్యూహాత్మకంగా సున్నితమైన ప్రాంతాలు. పఠాన్‌కోర్, జలంధర్, జైసల్మేర్ వంటి ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు చేసిన నేపథ్యంలో భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీని జారీ చేశాయి.

## వాట్సప్‌కు నష్టపరిహారం చెల్లించండి

న్యూఢిల్లీ : ఇజ్రాయిల్‌కు చెందిన ఎన్ఎస్ఓ గ్రూపునకు అమెరికా న్యాయస్థానం షాక్ ఇచ్చింది. ఈ గ్రూపుపై నమోదైన సైబర్ గూఢచర్యం కేసులో మెటా యాజమాన్యంలోని వాట్సప్‌కు సుమారు 168 మిలియన్ డాలర్ల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు చెప్పింది. ఎన్ఎస్ఓ గ్రూపు పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగించి మెసేజింగ్ వేదికలోని వినియోగదారుల స్మార్ట్‌ఫోన్లను హ్యాక్ చేసిందంటూ 2019లో ఉత్తర కాలిఫోర్నియాలోని ఫెడరల్ కోర్టులో వ్యాజ్యం దాఖలైంది. యాప్ ద్వారా పాత్రికేయులు, న్యాయవాదులు, మానవ హక్కుల కార్యకర్తలు, ఇతరులను ఎన్ఎస్ఓ లక్ష్యంగా చేసుకున్నదని ఆరోపిస్తూ వాట్సప్ ఆ కేసు పెట్టింది. ఎన్ఎస్ఓకు చెందిన నిఘా వ్యవస్థ ఎలా పనిచేస్తోందో విచారణలో బహిర్గతమైందని మెటా ఓ బ్లాగులో వ్యాఖ్యానించింది. పెగాసస్ స్పైవేర్ ఓ పరికరంలోని యాప్ నుండి రహస్యంగా డేటాను సేకరించి వినియోగదారులకు తెలియకుండానే ఫోన్ కెమేరా లేదా మైక్రోఫోన్‌ను రిమోట్‌గా యాక్టివేట్ చేయగలదని మెటా తెలిపింది. కేసును విచారించిన అమెరికా న్యాయస్థానం నష్టపరిహారంగా 444,719 డాలర్లు, శిక్షార్హమైన నష్టం కింద మరో 162,254,000 డాలర్లు వాట్సప్‌కు చెల్లించాలని తీర్పు చెప్పింది.

## హైకోర్టు జడ్జిల ఖాళీలను త్వరగా భర్తీ చేయండి

న్యూఢిల్లీ :హైకోర్టు జడ్జీల నియామకాలను వెంటనే భర్తీ చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ ఖాళీలు దేశవ్యాప్తంగా న్యాయపరిపాలనపై ప్రభావం చూపుతున్నాయని వ్యాఖ్యానించింది. హైకోర్టు జడ్జీల నియామకాలకు సంబంధించి కొలీజియం సిఫారసులను వెంటనే క్లియర్ చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఖైదీల బెయిల్ ప్రక్రియలో జాప్యాన్ని ఎత్తిచూపుతూ సుమోటోగా దాఖలైన కేసును జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. జడ్జీల నియామకాల కోసం సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులను త్వరగా ఆమోదించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని కొలీజియం సభ్యులు, జస్టిస్ ఎ.ఎస్.ఓకా పేర్కొన్నారు. హైకోర్టులలో ఏడులక్షలకు పైగా క్రిమినల్ ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండటంపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. 2022, నవంబర్ 9 నుండి రాష్ట్ర హైకోర్టులకు సుప్రీంకోర్టు కొలీజియం చేసిన 29 సిఫారసులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు సుప్రీంకోర్టు ఇటీవల ప్రచురించిన డేటాలో వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు కేసుపై కూడా ధర్మాసనం విచారణ చేపట్టింది. అలహాబాద్ హైకోర్టులో 160 మంది జడ్జీలు ఉండగా, కేవలం 79 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. హైకోర్టులో రెండులక్షలకు పైగా క్రిమినల్ ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి. బాంబే హైకోర్టులో మొత్తం 94మంది జడ్జీల్లో 66మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఢిల్లీలో 60 మందికి 41మంది మాత్రమే ఉండగా, కోల్‌కతా హైకోర్టులో 72మందికి కేవలం 44మంది ఉన్నారు.

## జనావాసాలపై పాక్ దాడులు..

**పాక్ ఫైటర్ జెట్ల కూల్చివేత**

న్యూఢిల్లీ : ఉరి సెక్టార్‌లో జనావాసాలపై దాడులకు పాకిస్తాన్ ప్రయత్నించింది. రాత్రి 12 గంటల ప్రాంతంలో షెల్లింగ్‌లతో చేసిన ఈ దాడిని సైన్యం తిప్పికొట్టింది. అంతకుముందు జమ్మూ, పఠాన్‌కట్, ఉధమ్‌పూర్, పోఖ్రాన్ సైనిక్ స్థావరాలు లక్ష్యంగా పాకిస్తాన్ దాడులకు దిగింది. ఈ అన్ని ప్రయత్నాలను తిప్పి కొట్టామని, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని భారత సైన్యం ప్రకటించింది.మరోవైపు ఈ దాడులకు ప్రతిగా కరాచి పోర్టుతో పాటు, పాకిస్తాన్‌లోని పలు నగరాలపై భారత్ దాడులు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఐఎన్ఎస్ విక్రాంత్ నుండి డ్రోన్లు, క్షిపణులతో చేసిన దాడిలో కరాచి పోర్టులో 10 కార్గో నౌకలు దెబ్బతిన్నట్లు కొన్ని వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అయితే, రాత్రి 1.30 గంటల వరకు సైన్యం ఈ వార్తలను ధృవీకరించలేదు జమ్మూ కాశ్మీర్‌తో పాటు, రాజస్థాన్, పంజాబ్‌లలో పూర్తిస్థాయి బ్లాక్‌అవుట్‌ను అమలు చేస్తున్నారు. పాకిస్తాన్‌కు చెందిన ఎఫ్16, యుద్ధ విమానంతో పాటు, మరో ఫైటర్‌జెట్‌ను సైన్యం కూల్చివేసినట్లు వార్తలు వస్తున్నాయి. 10 పాకిస్తాన్ క్షిపణులను కూడా భారత్ నేలకూల్చింది. దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో జనసంచారాన్ని ప్రభుత్వం నిషేధించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పెట్రోల్, డీజిల్ సరఫరాపై క్లారిటీ ఇచ్చిన ఇండియన్ ఆయిల్!







ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అనవసరమైన భయాందోళనలకు గురికాకుండా ఉండాలని ప్రజలను కోరింది. అలా చేయడం వల్ల కంపెనీ సజావుగా సరఫరా కార్యకలాపాలను నిర్వహించడానికి, అందరికీ అంతరాయం లేకుండా ఇంధన లభ్యతను నిర్ధారించడంలో సహాయపడుతుందని నొక్కి చెప్పింది. దేశవ్యాప్తంగా ఇంధనం, ఎల్‌పీజీ సరఫరాలు స్థిరంగా ఉన్నాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ శుక్రవారం ప్రజలకు తెలిపింది. ఇండియన్ ఆయిల్ దేశవ్యాప్తంగా తగినంత ఇంధన నిల్వలను కలిగి ఉందని, మా సరఫరా లైన్లు సజావుగా పనిచేస్తున్నాయని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇంధనం, ఎల్‌పీజీ తమ అన్ని అవుట్‌లెట్లలో తక్షణమే అందుబాటులో ఉన్నాయని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అనవసరమైన భయాందోళనలకు గురికాకుండా ఉండాలని ప్రజలను కోరింది. అలా చేయడం వల్ల కంపెనీ సజావుగా సరఫరా కార్యకలాపాలను నిర్వహించడానికి, అందరికీ అంతరాయం లేకుండా ఇంధన లభ్యతను నిర్ధారించడంలో సహాయపడుతుందని నొక్కి చెప్పింది. ప్రశాంతంగా ఉండటం, అనవసరమైన రద్దీని నివారించడం ద్వారా మీకు మెరుగ్గా సేవ చేయడంలో మాకు సహాయపడండని తెలిపింది. ఇది మా సరఫరా లైన్లను సజావుగా నడుపుతూనే ఉంటుంది. అందరికీ అంతరాయం లేకుండా ఇంధన ప్రాప్యతను నిర్ధారిస్తుందని తెలిపింది. ఈ మేరకు తన ఀ ఖాతాలో ఒక పోస్ట్‌లో పేర్కొంది. రెండు అణ్వాయుధ దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు ఇంధనం నిల్వ చేసుకోవడానికి పరుగెత్తడంతో పెట్రోల్ బంకుల వద్ద పొడవైన క్యూలు ఉన్నట్లు సోషల్ మీడియా పోస్టులు, వీడియోలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేశారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ అంతటా తొమ్మిది ప్రదేశాలలో ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని సమన్వయంతో క్షిపణి దాడి చేసిన ' ఆపరేషన్ సిందూర్ ' ద్వారా ఈ భయాందోళనలు చెలరేగాయి. పానిక్ బైయింగ్: బుధవారం పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో విస్తృతంగా భయాందోళనలు నెలకొన్నట్లు నివేదించింది. ఇక్కడ నివాసితులు ఇంధనం, అవసరమైన సామాగ్రిని నిల్వ చేసుకోవడానికి పరుగెత్తారు. స్థానిక పెట్రోల్ పంప్ యజమానిని ఉటంకిస్తూ హిందూస్తాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, పెరుగుతున్న ప్రజల ఆందోళన మధ్య ఇంధన అమ్మకాలు మూడు రెట్లు పెరిగాయి.

## జపాన్‌ను అధిగమించిన భారత్.. ప్రపంచంలోనే నాలుగో స్థానం!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు +ఙూ ఴ4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, జపాన్ జిడిపి ఴ4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జిడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది. ఆ సమయంలో భారతదేశ +ఙూ 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ +ఙూ 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జిడిపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది.

## మార్కెట్లలో.. ఉద్రిక్తతల భయాలు

భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్లలో ఆందోళన ను రేకెత్తించాయి. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు బదులుగా పాక్ భారత్‌లోని సరిహ ద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు పాల్పడు తోందనే రిపోర్టులు మార్కెట ్లలో ప్రతికూలతను పెంచాయి. మరోవైపు భారత సైన్యం దాడుల్లో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమై నట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామాలు దలాల్ స్ట్రీట్‌లో అమ్మకాల ఒత్తిడిని పెంచాయి. ముఖ్యంగా చివరి గంటలో అమ్మకాల వెల్లువ చోటు చేసుకోవడంతో గురువారం బిఎస్ ఇ సెన్సెక్స్ 411.97 పాయింట్లు లేదా 0.51 శాతం పతనమై 80,334.81కి పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 140.60 పాయింట్లు లేదా 0.58 శాతం నష్టంతో 24,273.80 వద్ద ముగిసింది. నిఫ్టీలో మిడ్‌క్యాప్ 100 సూచీ 1.95 శాతం, స్మాల్‌క్యాప్ 1.43 శాతం చొప్పున పతనమ య్యాయి. నిఫ్టీలో ఐటి, మీడియా రంగాలు మిగితా అన్నీ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. ఆటో, ఎనర్జీ, ఎఫ్ఎంసిజి, రియాల్టీ, లోహ, ఫార్మా, ఆయిల్ అండ్‌గ్యాస్ తదితర రంగాలు 1 శాతం పైగా నష్టపోయాయి. సెన్సెక్స్30లో 26 సూచీలు నేల చూపులు చూశాయి. యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, టైటన్ షేర్లు స్వల్పంగా పెరిగాయి. ఎటర్నల్ (జొమాటో) 3.97 శాతం, ఎంఅండ్ఎం 3.36 శాతం, బజాజ్ ఫిన్ 2.19 శాతం, మారుతి సుజుకి 2.04 శాతం, టాటా స్టీల్ 2.19 శాతం చొప్పున అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. భారత వైమానిక దాడుల దెబ్బకు పాకిస్థాన్ మార్కెట్లు కుప్పకూలాయి. బుధవారం సెషన్‌లో నూ భారీ నష్టాలు చవి చూసిన కెఎస్ఇ-30 సూ చీ గురువారం మరో 7.2 శాతం పతనమయ్యిం ది. కరాచీ సమీపంలో భారత సైనిక బలగాలు విరుచుకుపడ్డాయన్న సమాచారం వ్యాపించడం తో అరగంట పాటు ట్రేడింగ్‌ను నిలిపివేశారు.



## మళ్లీ షాకిచ్చిన బంగారం..



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

## మా సహనాన్ని అలుసుగా తీసుకోవద్దు

న్యూఢిల్లీ : భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక సందేశం పంపారు. భారత్ పై పాక్ క్షిపణి, డ్రోన్ దాడులకు యత్నించడం, వా టిని సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టిన తరుణంలో గురువారంనాడు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని పరీక్షించొద్దని, అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సన్నద్ధం కావాలని హితవుపలికారు. నేషనల్ క్వాలిటీ కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ భారత్ ఎప్పుడూ సంయమనంతోనే వ్యవహరిస్తోందని, చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం వెతకడాన్ని విశ్వసిస్తామన్నారు. అలాగని మా ఓపికను నశింపజేయాలనుకుంటే శత్రువు పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. దేశ సాయుధ బలగాలు అత్యంత నిర్థిష్ట , ఖచ్చితమైన రీతిలో టార్గెట్‌ను అనూహ్య రీతిలో ఛేదించాని ప్రశంసించారు. ' మనం గురి చూసి ఎంచుకున్న లక్షాన్ని దెబ్బతీశాం. క్రమంలో మన సేనల శక్తియుక్తులు శత్రువు అంచనాలకు అందని రీతిలో ఉన్నాయి. దెబ్బకు దెబ్బతీసి మనం మన సత్తా చాటుకున్నాం' ఆయన వ్యాఖ్యానించారు. పలు ఉగ్రవాద స్థావరాల ధ్వంసం, వంద మంది వరకూ టెర్రరిస్టుల హతం , కీలక ఆయుధ వ్యవస్థలు తుత్తునియలు ఇవన్నీ క్షణాల వ్యవధిలో చేసి , భారతీయ సైన్యం శక్తిని పొరుగుదేశానికి చవిచూపారని పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలకు పలు విధాలుగా ఊతం ఇస్తూ , విషసర్పాలకు తమ భూభాగంలో ఆశ్రయం కల్పించిన పాక్‌కు పహల్గాం దాడి తరువాత సైన్యం అత్యంత ఘాటైన రీతిలో సమాధానం ఇచ్చిందని రాజ్‌నాథ్ తెలిపారు.



## కియా నుంచి కారెన్స్ క్లావిస్

దక్షిణ కొరియా ఆటోమొబైల్ దిగ్గజం కియా.. తన పాపులర్ కారు కారెన్స్‌లో ప్రీమియం వెర్షన్ 'కారెన్స్ క్లావిస్'ను గురువారం ఆవిష్కరించింది. భారత్ నుంచే అంతర్జాతీయ మార్కెట్లోకి ఈ కారును విడుదల చేసినట్లు కియా ఇండియా హెడ్ హర్దీప్ సింగ్ బ్రార్ వెల్లడించారు. దేశీయ మార్కెట్లో ఎంపీవీ, ఎస్‌యూవీ 7 సీట్ల విభాగాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ కొత్త మోడల్‌ను తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ప్రీమియం ఫీచర్లు, మూడు వరుసల్లో సీటింగ్ సహా మరికొన్ని ప్రత్యేకమైన ఫీచర్లతో కారెన్స్ క్లావిసను రూపొందించినట్లు ఆయన తెలిపారు. మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్స్‌తో పెట్రోల్, డీజిల్ వేరియంట్లలో ఈ కారు అందుబాటులో ఉండనుంది. ఈ కారు బుకింగ్స్‌ను కియా ఇప్పటికే ప్రారంభించగా ధరను మాత్రం నెలాఖరులో ప్రకటించనుంది. కారెన్స్ విడుదల చేసిన మూడేళ్లలోనే 2 లక్షల యూనిట్లను విక్రయించినట్లు కియా ఇండియా ఎండీ, సీఈఓ గ్వాంగు లీ తెలిపారు.



# ఫేక్ న్యూస్ స్ప్రెడ్ చేయకండి..!




భారత్-పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నకిలీ వీడియోలపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆందోళన వ్యక్తం చేశాడు. భారత సైన్యం ధైర్యాన్ని ప్రశంసిస్తూ, నకిలీ వార్తలను నమ్మకూడదని, బాధ్యతాయుతంగా ఉండాలని కోరాడు. దేశ రక్షణలో సైన్యం పాత్రను కొనియాడారు. భారత్ పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్ని విషయం తెలిసిందే. ఒక రకంగా రెండు దేశాల మధ్య అనధికారిక యుద్ధం మొదలైందని నిపుణులు అంటున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేపట్టింది. దీనికి ప్రతీకారంగా పాకిస్థాన్ జమ్మూ కశ్మీర్‌తో పాటు పలు ప్రాంతాలపై దాడికి యత్నించింది. కానీ, వాటిని భారత్ తప్పికొట్టింది. ఆ తర్వాత భారత్ పాక్‌పై దాడి చేసినట్లు ఇప్పటి వరకు సమాచారం అందుతోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో పలు వీడియోలు వైరల్ అవుతున్నాయి. వాటిలో 90 శాతం ఫేక్ వీడియోలు, ఏఐ జనరేటెడ్ వీడియోలు అంటూ కొంతమంది ఫ్యాక్ట్ చేసి నిరూపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఫేక్ వీడియోలతో పాటు, పాకిస్థాన్ దాడులను తిప్పికొడుతూ, పాక్‌పై దాడి చేస్తున్న సాయుధ దళాల గురించి కూడా రోహిత్ ఎక్స్ వేదికగా స్పందించాడు. "గడిచే ప్రతి క్షణం, తీసుకునే ప్రతి నిర్ణయంతో నేను మన భారత సైన్యం, భారత వైమానిక దళం, భారత నావికాదళం పట్ల చాలా గర్వంగా ఉన్నాను. మన యోధులు మన దేశ గౌరవానికి అండగా నిలుస్తున్నారు. ప్రతి భారతీయుడు బాధ్యతాయుతంగా ఉండటం, నకిలీ వార్తలను వ్యాప్తి చేయకుండా లేదా నమ్మకుండా ఉండటం ముఖ్యం. అందరూ సురక్షితంగా ఉండండి!" అంటూ ట్వీట్ చేశాడు.

## క్వార్టర్స్‌లో ఆయుష్ తైపీ ఓపెన్ బ్యాడ్మింటన్ 2025

భారత యువ షట్లర్ ఆయుష్ శెట్టి తైపీ ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్‌లో క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్నాడు. వరుసగా రెండో విజయం నమోదు చేసిన ఆయుష్ శెట్టి పురుషుల సింగిల్స్‌లో సత్తా చాటాడు. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్‌ఫైనల్లో మాజీ వరల్డ్ నం.1, భారత అగ్రశ్రేణి షట్లర్ కిదాంబి శ్రీకాంత్‌పై మూడు గేముల మ్యాచ్‌లో గెలుపొందాడు. గంటకు పైగా సాగిన మ్యాచ్‌లో ఆయుష్ శెట్టి 21-16, 15-21, 21-17తో కిదాంబి శ్రీకాంత్‌పై గెలుపొందాడు. తొలి గేమ్‌ను 21-16తో సొంతం చేసుకున్న ఆయుష్.. రెండో గేమ్‌లో కిదాంబికి తలొగ్గాడు. కీలక గేమ్‌లో పైచేయి సాధించిన శ్రీకాంత్ జోరందుకున్నట్టే కనిపించాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో శ్రీకాంత్‌ను చిత్తు చేసిన శెట్టి క్వార్టర్‌ఫైనల్ బెర్త్ కైవసం చేసుకున్నాడు. నేడు సెమీఫైనల్లో చోటు కోసం కెనడా షట్లర్, ఏడో సీడ్ బ్రయాన్ యాంగ్‌తో ఆయుష్ శెట్టి తలపడనున్నాడు. మరో ప్రీ క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో తరుణ్ మానెపల్లి వరుస గేముల్లో నిరాశపరిచాడు. 34 నిమిషాల్లోనే ముగిసిన మ్యాచ్‌లో 13-21, 9-21తో మహ్మద్ జాకి చేతిలో ఓటమి చెందాడు. మహిళల సింగిల్స్ విభాగంలో అన్‌సీడెడ్ ఉన్నతి హుడా సైతం క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. చైనీస్ తైపీ షట్లర్ లిన్ సి యన్‌పై 21-12, 21-7తో ఉన్నతి మెరుపు విజయం సాధించింది. 27 నిమిషాల్లోనే ప్రత్యర్థిని చిత్తు చేసిన ఉన్నతి నేడు జరిగే క్వార్టర్‌ఫైనల్ సమరంలో మరో చైనీస్ తైపీ షట్లర్ హంగ్ యి టింగ్‌తో పోటీపడనుంది. మహిళల సింగిల్స్‌లో ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయ, అన్మోల్, రక్షిత శ్రీ రామ్‌రాజ్‌లు తొలి రౌండ్లోనే నిష్క్రమించిన సంగతి తెలిసిందే. డబుల్స్ విభాగంలో భారత షట్లరు ఎవరూ పోటీపడటం లేదు. సాత్విక్, చిరాగ్ శెట్టి సహా పుల్లెల గాయత్రి, ట్రెసా జాలిలు తైపీ ఓపెన్‌కు దూరంగా ఉన్నారు. సింగిల్స్ స్టార్ షట్లర్లు పి.వి సింధు, లక్ష్యసేన్, హెచ్.ఎస్ ప్రణరు సైతం తైపీ ఓపెన్‌లో పోటీపడటం లేదు.






## రోహిత్ స్థానాన్ని భర్తీ చేయడం కష్టమే

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటిస్తూ తీసుకున్న సంచలన నిర్ణయంపై భారత మాజీ క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. రోహిత్ ఉన్నట్టుండి ఇలాంటి కఠిన నిర్ణయం ఎందుకు తీసుకున్నాడో తనకు ఇంత వరకు అర్థం కాలేదన్నాడు. భారత క్రికెట్‌పై రోహిత్ తనదైన ముద్ర వేశాడన్నాడు. మూడు ఫార్మాట్‌లలోనూ రోహిత్ అసాధారణ బ్యాటింగ్‌ను కనబరిచాడని కపిల్ ప్రశంసించాడు. రోహిత్ లాంటి క్రికెటర్లు చాలా అరుదుగా లభిస్తారన్నాడు. అతని రిటైర్మెంట్ టీమిండియాకు షాక్‌లాంటిదేనని పేర్కొన్నాడు. కీలకమైన ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ తీసుకున్న నిర్ణయం సరైంది కాదన్నాడు. మరి కొంత కాలం పాటు అతను టెస్టుల్లో కొనసాగి ఉండాల్సిందని సూచించాడు. ఇక రోహిత్ లోటును పూడ్చడం చాలా కష్టంతో కూడుకున్న అంశమన్నాడు. అతనిలాగా వేగంగా బ్యాటింగ్ చేయడం అందరికి సాధ్యం కాదన్నాడు. రోహిత్ భారత్‌కు లభించిన ప్రతిభావంతులైన క్రికెటర్లలో ఒకడన్నాడు. కెప్టెన్‌గా, బ్యాటర్‌గా భారత క్రికెట్‌పై తనదైన ముద్ర వేశాడన్నాడు. రోహిత్ వంటి క్రికెటర్లు చాలా అరుదుగా లభిస్తారని కపిల్ దేవ్ పేర్కొన్నాడు.

## చరిత్ర సృష్టించిన ధోనీ..

బుధవారం కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) 2 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీఎస్‌కే కెప్టెన్ ఎంఎస్ ధోనీ అరుదైన మైలురాయిని చేరుకున్నారు. నిన్నటి మ్యాచ్‌లో ఎంఎస్‌డీ అజేయంగా 18 పరుగులు చేశారు. తద్వారా ఐపీఎల్ చరిత్రలోనే మరే ఇతర ఆటగాడు సాధించని ప్రత్యేకమైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్ హిస్టరీలో 100 మ్యాచ్‌ల్లో నాటౌట్‌గా నిలిచిన ఏకైక ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. మహీ ఇప్పటికే అత్యధిక సార్లు నాటౌట్‌గా నిలిచిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉండగా%ా% ఇప్పుడు అతను 100 సార్లు నాటౌట్ అనే మైలురాయిని కూడా సాధించాడు. మొత్తం 241 ఇన్నింగ్స్‌లలో ఈ ఫీట్‌ను నమోదు చేశాడు. కాగా, ఈ జాబితాలో ధోనీ తర్వాత రెండో స్థానంలో సీఎస్‌కే ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఉన్నాడు. అతను 80 సార్లు నాటౌట్‌గా నిలిచాడు..







## ఐపిఎల్‌ను నిరవధిక వాయిదా: బిసిసిఐ

భారత్-పాక్ యుద్ధ ఉద్రిక్తతల వేళ... ఐపిఎల్‌ను బిసిసిఐ నిరవధిక వాయిదా వేసింది. భద్రతా కారణాల దృష్ట్యా గురువారం ధర్మశాలలో జరిగిన పంజాబ్, ఢిల్లీ మ్యాచ్‌ను మధ్యలోనే నిలిపివేసిన సంగతి తెలిసిందే. పొరపాటున ఏ మిసైల్ లేదా డ్రోన్ దాడి స్టేడియంలో పడితే.. వేలల్లో ప్రేక్షకులు, పదుల సంఖ్యలోని విదేశీ, భారత క్రికెటర్లకు జరిగే ప్రాణనష్టం ఊహకందదంటూ.. నెటిజన్లు సోషల్ ప్లాట్ ఫాంపై అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపిఎల్‌ను రద్దు చేయాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) ఉన్నతాధికారులు భావించారు. వినోదం కంటే కూడా దేశ రక్షణ, ఆటగాళ్ల భద్రతే తమకు ప్రధానమని బోర్డు ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. అందుబాటులో ఉన్న బిసిసిఐ ఉన్నతాధికారులతో నేడు సమావేశమై ఐపిఎల్ పై తుది నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఐపిఎల్ రద్దు లేదంటే వాయిదా ప్రకటన వెలువడుతుందని బిసిసిఐ వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో.. ఐపిఎల్‌ను నిరవధిక వాయిదా వేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ఐపిఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులపై సమీక్షిస్తున్నామన్నారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత ఇంకా కొనసాగుతూనే ఉందని చెప్పారు. ఐపిఎల్ మ్యాచ్‌ల విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాల్ని పాటిస్తామన్నారు. ఇప్పటివరకైతే కేంద్రం నుంచి తమకెలాంటి సూచనలు రాలేదని తెలిపారు. ఆటగాళ్ల భద్రత, రవాణా తదితర పరిస్థితుల్ని సమీక్షించాకే తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. లక్నోలో శుక్రవారం లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగాల్సిన మ్యాచ్‌కు ఏ ఇబ్బందులు లేవు కాబట్టి మ్యాచ్ షెడ్యూల్ ప్రకారం జరిగే అవకాశాలే ఉన్నాయని తెలిపారు. ఐపిఎల్ లో నేడు లక్నో వేదికగా ఈరోజు రాత్రి 7 గంటల 30 నిముషాలకు లక్నో వర్సెస్ బెంగళూరు మ్యాచ్ జరగాల్సి ఉంది.

## పాకిస్తాన్ సూపర్ లీగ్‌పై నీలి నీడలు




పాకిస్తాన్ సూపర్ లీగ్(పిఎస్‌ఎల్)పై నీలినీడలు కమ్ముకున్నాయి. బుధవారం అర్ధరాత్రి రావల్పిండి క్రికెట్ స్టేడియం సమీపంలో డ్రోన్ అటాక్ జరిగినట్లు సమాచారం. ఇక్కడే గురువారం రాత్రి పాకిస్తాన్ సూపర్ లీగ్ మ్యాచ్ జరగాల్సి ఉంది. బాబర్ ఆజం కెప్టెన్సీలోని పెషావర్ జల్మీ- డేవిడ్ వార్నర్ సారథ్యంలోని కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు పాక్ క్రికెట్ బోర్డు షెడ్యూల్ ఖరారు చేసింది. అయితే, స్టేడియానికి దగ్గర్లోనే డ్రోన్ దాడి జరగడంతో అప్రమత్తమైన పాక్ బోర్డు.. క్రికెటర్లు రావల్పిండి విడిచి వెళ్లిపోవాలని ఆదేశించినట్లు సమాచారం. అలాగే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, జింబాబ్వే తదితర దేశాలకు చెందిన పలువురు క్రికెటర్లు ఈ లీగ్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోవైపు.. భారత్-పాక్ పరస్పర దాడుల నేపథ్యంలో తమ పౌరులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అమెరికా చెప్పడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలాంటి సమయంలో పాకిస్తాన్ ప్రీమియర్ లీగ్ షెడ్యూల్ ప్రకారం సాగుతుందా? అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

## నూతన పోప్‌గా రాబర్ట్ ప్రెవోస్ట్



రోమన్ కాథలిక్ చర్చి నూతన పోప్, నాయకుడిగా అమెరికన్ కార్డినల్ రాబర్ట్ ప్రెవోస్ట్ గురువారం ఎన్నికయ్యారు. పోప్‌గా ఎన్నికగానే పోల్ లియోగా తన పేరును మార్చుకున్నారు. పోప్ ఎన్నిక కోసం వాటికన్ సిటీలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 133 మంది కార్డినల్స్ రెండు రోజుల పాటు సమావేశ మయ్యారు. వీరిలో కనీసం 89 మంది ఓట్లతో కొత్త పోప్‌ను ఎన్నుకున్నారు. పోప్‌గా ఓ అమెరికన్ ఎన్నికవడం చరిత్రలో ఇదే తొలిసారి. సమావేశం రెండోరోజు పోప్ ఎన్నిక పూర్తికాగానే సంప్రదా యబద్ధంగా సిస్టీన్ చాపెల్ చిమ్నీ నుంచి తెల్లటి పొగ వెలువడింది. సెయింట్ పీటర్స్ బసిలికా గంటలు మోగాయి. దీంతో సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లోని జనసమూహం హర్షధ్వానాలతో హోరెత్తింది. కొత్త పోప్ ఎవరో తెలుసుకోవడానికి ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన దాదాపు పదివేల మంది సెయింట్ పీటర్స్ వద్ద రోజులతరబడి వేచి ఉన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# రామ్ చరణ్ క్లాసిక్ సీక్వెల్



35 సంవత్సరాల తర్వాత విడుదలవుతున్న జగదేకవీరుడు అతిలోకసుందరిని ఆస్వాదించడం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఉన్నారని అడ్వాన్స్ బుకింగ్స్ తేటతెల్లం చేశాయి. 1990 తుఫానులో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు తడిసి ముద్దవుతున్న టైంలో ఈ సినిమా సృష్టించిన రికార్డుల గురించి ఎంత చెప్పినా తక్కువే. మూడు దశాబ్దాల తర్వాత కూడా ఇళయరాజా పాటలు చెవుల్లో అమృతం పోస్తున్నా, చిరంజీవి శ్రీదేవి జంటను అలాగే చూస్తూ ఉండాలని అనిపించినా అదంతా దర్శకుడు రాఘవేంద్రరావు మహత్యమే. అఫోర్డ్స్ నిర్మాత అశ్వినిదత్ సాహసాన్ని ప్రస్తావించకుండా ఉండలేం. అంత గొప్ప క్లాసిక్ వెనుక మహా యజ్ఞమే జరిగింది.అయితే దీనికి ఎప్పటి నుంచో సీక్వెల్ వస్తే బాగుంటుందనే డిమాండ్ బాహుబలి నుంచి ఎక్కువగా వినిపిస్తోంది. దర్శకేంద్రులు సుముఖంగా లేనప్పటికీ అశ్వినీదత్ మాత్రం సిద్ధంగా ఉన్నారు. రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా చేస్తే బాగుంటుందనేది చిరంజీవి వ్యక్తిగత కోరిక. ఇవాళ రిలీజ్ చేసిన ప్రమోషనల్ ఇంటర్వ్యూలో ఒక ఇంటరెస్టింగ్ ట్విస్ట్ బయట పడింది. వీడియో ద్వారా టీమ్‌తో మాట్లాడిన రామ్ చరణ్ జగదేకవీరుడు అతిలోకసుందరిలో ఉంగరం ఏమైంది, చేప ఏమైంది లాంటి ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా నాగ్ అశ్విన్ ని డిమాండ్ చేస్తున్నానని చెప్పడం ఫ్యాన్స్ ని ఆశ్చర్యానికి గురి చేసింది. అంటే తెరవెనుక దీని గురించి చర్చలైతే జరుగుతున్నాయన్న మాట. చరణ్ ప్రత్యేకంగా నాగ్ అశ్విన్ పేరే ప్రస్తావించడానికి కారణం ఆయన్ని డైరెక్ట్ చేయమని అడగటమేగా. నిజంగా రాజు ఇంద్రజలకు సంతానం కలిగి అతను రామ్ చరణ్ అయ్యి, ఇంకో లోకం నుంచి జాన్వీ కపూర్ వస్తే ఆ కలయిక చాలా బాగుంటుంది.

# ఈ అమ్మాయి యాక్టరే కాదు..



డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యా.. ఒకప్పుడు చాలామంది హీరోలు, హీరోయిన్లు ఈ మాట చెప్పేవారు. ఐతే గతంలో సినిమాల్లోకి రావాలంటే చదువు పక్కన పెట్టేయాల్సిందే అనుకునేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. చదువుకుంటూ సినిమాలు చేస్తున్న వాళ్లున్నారు. చదువు పూర్తి చేసి సినిమాల్లోకి అడుగు పెడుతున్న వాళ్లూ ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్లో డాక్టర్ అయ్యాక యాక్టర్లు అయిన వాళ్ల జాబితా పెద్దదే. సీనియర్ హీరోల్లో ఒకరైన రాజశేఖర్ ముఖానికి రంగేసుకోవడానికి పూర్వం డాక్టర్ అన్న సంగతి తెలిసిందే. ఇక క్యారెక్టర్ రోల్స్‌తో పాపులర్ అయిన భరత్ కూడా డాక్టరే.హీరోయిన్లలో ఈ జాబితాలో కొంచెం పెద్దదే. సాయిపల్లవి, మీనాక్షి చౌదరి, శ్రీ లీల, రూప కొడవయూర్, కామాక్షి భాస్కర్ల.. ఇలా చాలామందే డాక్టర్స్ టర్న్డ యాక్టర్స్ ఉన్నారు. ఈ జాబితాలోకి కొత్తగా చేరిన పేరు.. కోమలి ప్రసాద్.ఇటీవలే విడుదలై బ్లాక్ బస్టర్ అయిన నాని సినిమా 'హిట్-3'లో కోమలి కీలక పాత్ర పోషించింది. రఫ్ అండ్ టఫ్ పోలీసాఫీసర్ పాత్రలో ఈ తెలుగమ్మాయి అదరగొట్టింది. హీరోయిన్ తర్వాత అంత ముఖ్యమైన లేడీ క్యారెక్టర్ తనదే. ఈ అమ్మాయి డెంటిస్ట్ అట. టీనేజీలోనే తాను నటి కావాలని అనుకున్నానని.. కానీ చదువు పూర్తయ్యాకే ఏదైనా అని చెప్పడంతో డెంటల్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసినట్లు ఆమె తెలిపింది. తర్వాత ఎంఎస్ కూడా చేద్దామని అనుకున్నానని.. కానీ అప్పుడే తనకు 'నేను సీతాదేవి' అనే సినిమాలో అవకాశం రావడంతో ఆ అప్లికేషన్ పక్కన పడేసి సినిమాల్లోకి వచ్చినట్లు వెల్లడించింది.

# 'వృశ్చికం' ప్రారంభం

మంగపుత్ర, యశ్విక జంటగా నటిస్తున్న సినిమా 'వృశ్చికం'. ఈ చిత్రాన్ని శ్రీ ఆద్య నిర్మాణం బ్యానర్ పై శివరామ్ నిర్మిస్తున్నారు. మంగపుత్ర దర్శకత్వం వహిస్తున్నారు. హైదరాబాద్ ఫిలింనగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలతో 'వృశ్చికం' సినిమా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ పాల్గొని గౌరవ దర్శకత్వం వహించారు. నటులు కోసూరి సుబ్రహ్మణ్యం కెమెరా స్విచ్చాన్ చేయగా, సుప్రీంకోర్టు అడ్వకేట్ హబీబ్ సుల్తానా క్లాప్ ఇచ్చారు. హీరో, దర్శకుడు మంగపుత్ర మాట్లాడుతూ "-నేను 15 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాను. నటుడిగా పవన్ కల్యాణ్ జల్సా, గబ్బర్ సింగ్, సర్దార్ గబ్బర్ సింగ్ మూవీస్ తో పాటు బాహుబలి 1, 2 చిత్రాల్లో నటించాను. రాజమౌళిని చూసి ఆయన దర్శకత్వానికి ఏకలవ్య శిష్యుడిగా మారాను. వృశ్చికం మూవీతో హీరోగా నటిస్తూ దర్శకుడిగా మారుతున్నాను. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ హారర్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంటుంది"అని అన్నారు. సంగీత దర్శకుడు ప్రమోద్ మాట్లాడుతూ "ఈ చిత్రంలో మూడు పాటలు ఉంటాయి. సాంగ్స్ తక్కువే అయినా బీజీఎంకు మంచి ప్రాధాన్యత ఉంటుంది"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ యశ్విక, కోసూరి సుబ్రహ్మణ్యం, క్రాంతి బలివాడ, సముద్రాల రవిచంద్ర పాల్గొన్నారు.



# ప్రీమియర్ షోలకు విశేష స్పందన

కథానాయిక సమంత నిర్మాతగా మారుతూ ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మించిన తొలి చిత్రం 'శుభం'. ఈ చిత్రం నేడు (శుక్రవారం) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, ప్రమోషనల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ చిత్రానికి యు/ఎ సర్టిఫికేట్ ఇచ్చారు. డిఫరెంట్ కామెడీ, హర్రర్ జోనర్‌లో ఈ చిత్రం అద్భుతంగా ఉందని సెన్సార్ బృందం ప్రశంసలు కురిపించింది. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ తదితరులు ముఖ్య పాత్రలను పోషించారు. వివేక్ సాగర్ ఆకర్షణీయమైన నేపథ్య సంగీతం, క్లింటన్ సెరెజో పాటలు స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. తన అభిరుచికి, ఆకర్షణీయమైన కథ చెప్పడంలో నిబద్ధతకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే సమంత ఈ చిత్రంతో నిర్మాణంలోకి ఒక ముఖ్యమైన అడుగు వేసింది. కొత్త వారిని ప్రోత్సహిస్తూ నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో కొన్ని చోట్ల పెయిడ్ ప్రీమియర్లు వేసి 'శుభం' మూవీని ప్రత్యేకంగా ప్రదర్శించారు. స్పెషల్ ప్రీమియర్ షోల నుంచి ఈ చిత్రానికి విశేషమైన స్పందన లభించింది అని చిత్ర యూనిట్ తెలిపింది.



# డ్రాగన్ భామ మీద అవకాశాల వర్షం

ఇండస్ట్రీలో అంతే. ఒక్క హిట్ జాతకాలను మార్చేస్తుంది. ఒక్క ఫ్లాప్ ఎక్కడికో కిందకు తీసుకెళ్తుంది. డ్రాగన్ రూపంలో సూపర్ సక్సెస్ అందుకున్న కయదు లోహర్ మొదటి క్యాటగిరీలోకి వస్తోంది. శ్రీవిష్ణు అల్లూరితో మన ప్రేక్షకులకు పరిచయమైనప్పటికీ డ్రాగన్ వచ్చే దాకా తనలో ఉన్న మేజిక్ జనాలకు అర్థం కాలేదు. కట్ చేస్తే తన డిమాండ్ తెలుగు తమిళ భాషల్లో విపరీతంగా పెరిగిపోయింది. నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబోలో తెరకెక్కబోయే ది ప్యారడైజ్ లో తనను తీసుకోవడం పక్కాని ఫిలిం నగర్ టాక్. ఇది చాలా పెద్ద ప్రమోషన్. ఈ ప్యాన్ ఇండియా మూవీ మీదున్న అంచనాల దృష్ట్యా ఇది క్రేజీ ఆఫర్. ఇప్పటికే తను విశ్వక్ సేన్ ఫంకీలో భాగమయ్యింది. అనుదీప్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఎంటర్ టైనర్ షూటింగ్ గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతోంది. అధర్వ - తమన్ నటిస్తున్న సినిమా, శింబు మూవీ, నివిన్ పౌలితో ఒక చిత్రం, జివి ప్రకాష్ కుమార్ తో మరొకటి ఇలా వరసగా తన ఖాతాలో పడ్డాయని చెన్నై రిపోర్ట్. రవితేజ - కిషోర్ తిరుమల కాంబో కోసం తనను సంప్రదించినట్టు లేటెస్ట్ అప్డేట్. ఇంకా అధికారికంగా ప్రకటించలేదు కానీ దాదాపుగా ఖరారైనట్టే. ఇలా మొత్తం అరడజను పైగా కమిట్ మెంట్లతో ఉన్న కయదు లోహర్ డైరీ చూస్తే ఇంకో రెండేళ్ల దాకా కాల్ షీట్లు దొరకడం అనుమానంగానే ఉంది. అంతేమరి విజయలక్ష్మి తలుపు తడితే కెరీర్ ఇలా మారిపోతుంది. తెలుగు తమిళంకు సమాన ప్రాధాన్యం ఇస్తానంటున్న కయదు లోహర్ రెమ్యునరేషన్ కూడా అంతే భారీగా పెరిగిందట. డ్రాగన్ ముందు వరకు ఛాన్స్ రావడమే ఎక్కువనుకుంటే ఇప్పుడు ఎంత అడిగినా ఇచ్చేందుకు నిర్మాతలు రెడీగా ఉన్నారు.



# మంచి కంటెంట్ ఉన్న సినిమా

బ్రహ్మాజీ, శత్రు, మాస్టర్ మహేంద్రన్ కీలక పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'కర్మణ్యేవాదికారస్తే'. క్రైం ఇన్వెస్టిగేషన్ జానర్ లో రూపొందిన ఈ సినిమా ట్రైలర్ రిలీజైంది. 2.38 నిమిషాలు ఉన్న ఈ ట్రైలర్‌లో ఫైట్స్, గన్ ఫైరింగ్, రొమాన్స్, థ్రిలింగ్ వంటి సన్నివేశా లు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. మూవీ ట్రైలర్‌లో బీజీఎమ్ హైలెట్‌గా నిలుస్తోంది. ఈ చిత్రాన్ని డిఎస్ఎస్ దుర్గా ప్రసాద్ ఉషస్విని ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మి-స్తున్నారు. అమర్ దీప్ చల్లపల్లి డైరెక్టర్‌గా చేస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్ విడుదల కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ప్రభు ముఖ్య అతిథిగా హాజరై టీమ్‌కి శుభాకాంక్షలు చెప్పా రు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాజీ మాట్లాడుతూ.."ఈ సినిమా కాన్సెప్ట్ చాలా బాగుంటుంది. శత్రువులు ఎక్కడో ఉండరు మన చుట్టూనే మన ఇంట్లోనే ఉంటారు అని ఒక చక్కటి కాన్సెప్ట్ తో డైరెక్టర్ ఈ సినిమాని మన ముందుకు తీసుకువస్తున్నారు"అని అన్నారు. డైరెక్టర్ అమర్ దీ ప్ చల్లపల్లి మాట్లాడుతూ.."ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్‌కు కూడా ఎంతో ప్రత్యేకత ఉంటుంది. ఇంతమంచి కంటెంట్ ని ప్రేక్షకుల ముం దుకు తీసుకు వస్తున్న ప్రొడ్యూసర్‌కి నా ధన్యవాదాలు"అని తెలిపా రు. ప్రొడ్యూసర్ డిఎస్ఎస్ దుర్గా మాట్లాడుతూ.."డైరెక్టర్ కథ చెప్పినప్పుడు నాకు చాలా బాగా నచ్చింది. ఈ సినిమాని ఒక చిన్న సినిమా గా కాకుండా ఒక మంచి కంటెంట్ ఉన్న సినిమాగా ప్రేక్షకులు ఆదరిస్తారని నేను గట్టిగా నమ్ముతున్నాను"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరో మాస్టర్ మహేంద్ర, బెనర్జీ, మధుర శ్రీధర్ పాల్గొన్నారు.




# బిగ్ మూవీలో ఐటమ్ సాంగ్?

అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప 2 సినిమాలో కిస్సిక్ అంటూ శ్రీలీల చేసిన ఐటమ్ సాంగ్ సినిమాను మరో స్థాయికి తీసుకు వెళ్లింది. అందుకే శ్రీలీల క్రేజ్ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో పెరిగింది. కిస్సిక్ కారణంగానే బాలీవుడ్‌లో సినిమాను చేసే అవకాశంను దక్కించుకుంది. తమిళనాట కూడా ఈ భామ ఒక సినిమాను చేస్తోంది. హీరోయిన్‌గా వరుసగా సినిమాలు చేస్తున్న శ్రీలీల త్వరలోనే తెలుగులో ఒక బిగ్ సినిమాలో ఐటమ్ సాంగ్ చేయబోతుందనే వార్తలు వస్తున్నాయి. రామ్ చరణ్ హీరోగా ఉప్పెన దర్శకుడు బుచ్చి బాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమాలో హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. బుచ్చి బాబు ఈ సినిమా కోసం ఒక స్పెషల్ సాంగ్‌ను ప్లాన్ చేస్తున్నాడట. ఈ పాటను శ్రీలీలతో చేయిస్తే ఎలా ఉంటుంది అనే విషయాన్ని నిర్మాతలు చర్చించారని సమాచారం. పుష్ప 2 సినిమాలో శ్రీలీల ఐటమ్ సాంగ్‌తో ఆకట్టుకుంది. దీంతో 'పెద్ది'లో శ్రీలీలను ఐటమ్ సాంగ్ కు ఎంపిక చేస్తే బాగుంటుదని ఫిల్మ్‌మేకర్స్ భావిస్తున్నారట. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించే ఈ పాట సమ్‌థింగ్ స్పెషల్‌గా ఉంటుందట.